batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

2 ఆగస్టు 2026
ఆదివారం



## రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :జిల్లా పర్యటనలో భాగంగా పోచంపాడ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిశీలనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులను నిజామాదబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



02

## రైస్ మిల్లర్‌లు



# మనోళ్లు

### మిలర్లపై చర్యలకు మోకాళ్లడ్డుతున్న అభయహస్తం

### నకిలీ చలాన్ల కుంభ కోణం నుంచి సీఎంఆర్ వడ్ల దారి మళ్లింపు వరకు

### సీఐడి విచారణ చేసిన, విజిలెన్స్ విచారణ అయినా అటేకెక్కల్సిందేనా




### అధికారులే చివరికి బలి పశువులు

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ.. వరి పంట సాగుతో పాటు, ధాన్యం సేకరణ లో ఆల్వేస్ స్టేట్ ఫస్ట్.. ఇవేమి ఊరికే చెప్పడం లేదు.. ప్రభుత్వం అదికారిక గణాంకాలు చెబుతున్నాయి.. ఉమ్మడి ఇందూర్ జిల్లా వరి పంట మీద పారిశ్రామికంగా ఆధారపడే రైస్ మిల్లులే పెద్ద పరిశ్రమ గా వ్యాపారుల తో పాటు ఎంతోమంది కి ప్రత్యక్షంగా, మరి కొంత మందికి పరోక్షంగా ఉపాధినిస్తుంది. రైతులు, వ్యాపారులు, కూలీలు అధికంగా ఆధారపడింది కూడా ఈ రంగం పైననే.. ఇదంతా ఒకవైపే అని చెప్పాలి.. రైతుల పంట సాగు చేస్తేనే ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర కావచ్చు లేదా బోనస్ అయినా దక్కెది. వ్యవసాయం పనులు చేస్తేనే కూలీలకు గానీ.. ధాన్యం బస్తాలు మొస్తే నే హమాలీ లకు కూలీ దక్కుతుంది.. కానీ మిల్లర్లు మాత్రం ప్రతి సంవత్సరం సీఎంఆర్ పేరిట వడ్లను కేటాయింపులు చేసుకొని మర ఆడించిన బియ్యం ను ఎఫ్సీఐ కి ఇవ్వకుండా ఎగవేత కు పాల్పడుతున్నారు.

02



02

## హైడ్రా అభివృద్ధి చేసిన..

### ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

### వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు

హైదరాబాద్, బతుకమ్మ :హైడ్రా పునరుద్ధరించిన ఉప్పల్ నల్ల చెరువు జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ నల్లచెరువు వరద నీరుతో నిండింది. భారీ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురికి కూపంగా మారిన ఈ చెరువును హైడ్రా పునరుద్ధ రిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ క్రమంలో వర్షాలు పడినప్పుడు వరద నీరు చెరువులోకి చేరేలా.. తక్కువ మొత్తంలో పారే మురుగు నీరు బైపాస్ చేసిన కాలువలోంచి  బయటకు పోయేలా కాలువలను హైడ్రా అభివృద్ధి చేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువున ఉన్న ప్రాంతాలు నీట మునగకుండా వరదనీరు నల్లచెరువుకు చేరింది. ఉప్పల్ నల్లచెరువులో 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి 70 ఎకరాల వరకు విస్తరించిన విషయం విదితమే. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తోంది.

#### ఇన్లెట్లు, ఔట్లెట్లు అభివృద్ధితో..

ఉప్పల్ నల్ల చెరువుకు ఎగువున ఉన్న నాచారం చెరువుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరేలా రెండు ఇన్లెట్లను హైడ్రా అభివృద్ధి చేసింది. అలాగే చెరువు నిందిన తర్వాత వరద నీరు సాఫీగా మూసీకి చేరేలా ఔట్లెట్ను కూడా తీర్చిదిద్దింది. నీటి నిల్వకే పరిమితం కాకుండా, ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదం కల్పించేలా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పటిష్టమైన మెయిన్ బండ్, పిల్లల కోసం ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు.



02

## సుప్రీంకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు

హైదరాబాద్, బతుకమ్మ :గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారని, సుప్రీంకోర్టులో సమర్థవంతమైన న్యాయపోరాటం కోసం ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వంటి న్యాయ నిపుణులను నియమించారని మంత్రి పేర్కొన్నారు.

## రూ.52 కోట్ల పెట్టుబడి మోసం కేసు

### కేరళలో ప్రధాన నిందితుడు అరెస్ట్

### 35 వాహనాలు స్వాధీనం

08



వెబ్ డెస్క్, బతుకమ్మ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచలనం సృష్టించిన రూ.52 కోట్ల పెట్టుబడి మోసం కేసులో ప్రధాన నిందితుడు భరత్ కుమార్‌ను పోలీసులు కేరళలో అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం చేపట్టిన ఆపరేషన్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడి వద్ద నుంచి 6 బస్సులు, 7 కార్లు, 14 ద్విచక్ర వాహనాలుసహా మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ వాహనాలన్నీ మోసపూరితంగా సంపాదించిన నిధులతో కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తు ప్రకారం, భరత్ కుమార్ భద్రాచలం ఐటీసీ కాంట్రాక్టులు ఇప్పిస్తామని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు వెల్లడైంది.

# రైస్ మిల్లర్‌లు మనోళ్లు

కేవలం ఎగవేత ద్వారా నే కోట్ల రూపాయల బియ్యం చెల్లింపులు చేయకుండా ప్రభుత్వం కు నష్టం తెస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సీఎంర్ కుంభకోణం ప్రతి ఏడాది యాసంగి, ఖరీఫ్ సీజన్లో బహిర్గతం అవుతుంది.. కానీ ఎగవేత దారుల పై కేసులకు పరిమితం అవుతున్నారు. వారిపై రెవిన్యూ రికవరీ యాక్ట్ లేదు క్రిమినల్ కేసులు లేవు.. ఇప్పటి వరకు మిల్లర్లు జైలుకు వెళ్లిన దాకలాలు ఉండవు. కోట్ల రూపాయల కుంభకోణాలు కేవలం సీఎంఆర్ వ్యవహారం లో వెలుగు చూడటం ప్రతి సీజన్ లో నిత్య కృత్యం అయింది. ఎందుకంటె పొలిటికల్ లీడర్ల అభయహస్తం మిలర్ల పై ఉండటమే కారణం..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మిల్లర్ల ధన దాహం తో కోట్ల రూపాయలు పక్క దారి పట్టిన వాటి రికవరీ లేకుండానే వారిని కనీసం బ్లాక్ లిస్ట్ లో పెట్టకుండా నే మళ్ళీ మళ్ళీ కోట్ల రూపాయలు వడ్లను అప్పగించి సహకరిస్తున్నారు పొలిటికల్ లీడర్లు.. ఏ పార్టీ అధికారం లో ఉంటే వారి అందదండలతో మిల్లర్లు ప్రతి పంట కాలంలో కోతల పేరుతో రైతుల ను, ఎగవేత తో ప్రభుత్వం కు నష్టాన్ని తెస్తున్నారు...

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా లో 2009 నుంచి 2012 వరకు వాణిజ్య పన్నుల శాఖలో నకిలీ చలాన్ కుంభ కోణం జరిగింది. దానికి సూత్రాధారులలో సింహ భాగం రైస్ మిల్లర్లే. ప్రభుత్వం కు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే ఒక్కో చలాన్ పై వందల ఫేక్ చలాన్ లతో చేసిన నష్టం అక్షరాలా రూ. 1200 కోట్ల పై మాటే. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత వెలుగు చుసిన ఈ కుంభం కోణం ను ఆనాటి ప్రభుత్వం సీఐడి చేత విచారణ చేయిశించింది. దాని తో మిల్లర్ల తో పాటు వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. క్రిమినల్ కేసులతో దిగివచ్చిన కొందరు మిల్లర్లు, ట్రేడర్స్ ప్రభుత్వం కు ఎగవేసిన పన్నులు వాయిదా లతో చెల్లించారు. ఈ కేసులో ఆనాడు ఇద్దరు సీ టీ ఓ లతో పాటు ఒక ఏసీ టి ఓ, ఒక ఎసి లను అరెస్ట్ చేసి జైలు కు పంపారు.. క్రిమినల్ కేసులు నమోదయినా, రెవిన్యూ రికవరీ యాక్ట్ పెట్టిన మిల్లర్లు ఎగేవేసిన పన్నులు మొత్తం చెల్లించకుండా నే మోకాళడ్డింది. దాని తో సీఐడి విచారణ ఇంకా తెములనే లేదు.

గత ప్రభుత్వం హయాంలో వందల కోట్ల సీఎంఆర్ వడ్లను మిల్లర్లు దారి మల్లించారు. సీ ఎం ఆర్ చెల్లింపుల కోసం పీడీయెస్ బియ్యం ను రిసైక్లింగ్ ద్వారా ఎఫ్సిఐ కు అప్పగించారు. కానీ కోట్ల రూపాయల బియ్యం మిల్లర్ల వద్ద ఉండిపోయింది. ఈ విషయం లో మాజీ ఎమ్మెల్యే తో పాటు పలువురు మిల్లర్ల పై కోటగిరి పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కేసులు నమోదు అయ్యాయి. కానీ ఒక్కరిని అరెస్ట్ చేయలేదు. ఆర్ ఆర్ యాక్ట్ అమలు చేస్తామని చెప్పిన ఇంత వరకు దాని ఊసే లేదు. కానీ ధాన్యం కేటాయింపులు చేసిన సివిల్ సప్లై డిఎం, సివిల్ సప్లై డిఎస్ఓ లను సస్పెండ్ చేసారు. 2023 లో జరిగిన ఈ వ్యవహారం లో ఒక జాయింట్ కలెక్టర్ పై ఇద్దరు సివిల్ సప్లై డిటి లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకొన్నారు. తరువాత వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం లోని పెద్దలు సీ ఎం ఆర్ కుంభకోణం పై అధికారం లేనప్పుడు గగ్గోలు పెట్టి, ప్రభుత్వ పగ్గాలు చేతికి వచ్చిన తరువాత సైలేంట్ అయ్యారు. ఎందుకంటే మిల్లర్లు మన పార్టీ వాళ్ళని, మన మద్ధత్తు దారులు అని అనుకోవడం కారణం.

తాజాగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని కాలూరు -ఖానాపూర్ పారిశ్రామిక వాడగా పేరుగానించిన ప్రాంతం లో రెండు రైస్ మిల్లు లు రూ. 72 కోట్ల సీఎంఆర్ ఎగవేతకు పాల్పడినట్టు విజిలెన్స్ విచారణ లో వెలుగు చూసింది. కామారెడ్డి జిల్లాలోని బీర్కూర్ లోని ఒక రైస్ మిల్లులో రూ. 2 కోట్ల ధాన్యం గల్లంతు అయినట్టు సమాచారం. ఇక కామారెడ్డి శివారులో నీ మరో రైస్ మిల్లు లో ఇదే తతంగం వెలుగు చూసింది. సంబందించిన మిల్లార్ల పై కేసులకు పరిమితం అవుతారా రికవరీ చేస్తారా అనే సంశయం వ్యక్తశీ అవుతుంది. మిల్లర్లు అధికార పార్టీ బడా నేతను శరణు కోరగా అభయహస్తం ఇచ్చినట్టు చర్చ జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో ప్రతి యేటా జరిగే తంతు మాదిరిగా నే సీఎంఆర్ ఎగవేత కేసు అటకేక్కుతుంది అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## సుప్రీంకోర్టు తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు

ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగానే సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు వచ్చిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ తీర్పు గోరవెల్లి, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఊపునిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందడంతో పాటు పలు ప్రాంతాల తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో కీలకమని తెలిపారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం ఫలించిందని ఆయన పేర్కొన్నారు.

## హైడ్రా అభివృద్ధి చేసిన..

కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా గడిపే ఆహ్లాదకరమైన ప్రదేశంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దుతున్నారు. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమైన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మూడు చెరువులు ప్రజలకు అంకితం కాగా, అదే తరహాలో ఉప్పల్ నల్లచెరువు కూడా త్వరలో నగరానికి మరో అందమైన జలవనరుగా మారనుంది.

## రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా పోలీస్ కమిషనర్ వారిని కలిసి పుష్ప మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రులకు పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రుల పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను పోలీసులు పర్యవేక్షించారు.

## సెల్యులైట్ అంటే ఏమిటి.. ఇది ఎవరికి వస్తుంది.. తగ్గాలంటే ఏం చేయాలి..?

శరీరంపై ముఖ్యంగా తొడలు, నడుము, పిరుదులు, పొట్ట భాగాల్లో చిన్న చిన్న గుంతల్లా కనిపించే చర్మ మార్పులను సెల్యులైట్ అంటారు. ఇది ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం కాకపోయినా, చాలామందిలో ఆత్మవిశ్వాసాన్ని తగ్గించే సౌందర్య సమస్యగా భావిస్తారు. ముఖ్యంగా మహిళల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పుల ద్వారా సెల్యులైట్‌ను తగ్గించుకోవడం లేదా నియంత్రించుకోవడం సాధ్యమవుతుంది. చర్మం ప్రధానంగా ఎపిడెర్మిస్, డెర్మిస్ అనే రెండు పొరలతో ఉంటుంది. ఈ పొరల కింద కొవ్వు కణాలు (ఫ్యాట్ సెల్స్) ఉంటాయి. సాధారణంగా ఈ కణాలు సమతుల్యంగా ఉన్నప్పుడు చర్మం మృదువుగా, సమానంగా కనిపిస్తుంది. అయితే కొవ్వు కణాలు పెద్దవిగా మారినప్పుడు అవి చర్మాన్ని బయటకు నెట్టడంతో చిన్న చిన్న గుంతలు ఏర్పడి, వాటినే సెల్యులైట్‌గా పిలుస్తారు. ఇది ఎక్కువగా తొడలు, నడుము, పిరుదులు, పొట్ట ప్రాంతాల్లో కనిపిస్తుంది.

## వానకు పడదాం ఆరోగ్యపు గొడుగు

వర్షం కురిసే ప్రతి చినుకూ ఆనందాన్ని తెస్తుంది. కాని దాన్ని ఆస్వాదించాలంటే శరీరం కూడా సన్నద్ధంగా ఉండాలి. ఆరోగ్యం అనేది ఒక్క రోజు జాగ్రత్త కాదు. ప్రతి రోజూ తీసుకునే నిర్ణయాల సమాహారం. అందుకే మన ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచుకోవాలి. జీవనశైలిని చక్కదిద్దుకోవాలి. శరీరం చెప్పే మాట వినాలి. ఇలాంటి చిన్నచిన్న జాగ్రత్తలతో సీజన్ వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే అప్రమత్తతే ఈ వానాకాలంలో ఆరోగ్యానికి మనం పట్టే గొడుగు.

ఎండాకాలంలో వేడిగాలులు, భారీ ఉష్ణోగ్రతలతో సతమతం అయిన ప్రజలకు వానాకాలం ఎక్కడ లేని ఉపశమాన్ని అందిస్తుంది. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గినా గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల సంఖ్య పెరుగుతుంది. తాగునీటి వనరులు కలుషితమయ్యే అవకాశం పెరుగుతుంది. వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్‌లాంటి సూక్ష్మజీవులు వ్యాప్తి చెందడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో జనసంచారం పెరుగుతుంది. అంటువ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుంది. అందుకే ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపించే వ్యాధులు, వాటి లక్షణాల గురించి తెలుసుకుంటే మనం భద్రంగా ఉండగలం.

**వ్యాధుల చొరబాటు**

వర్షాకాలంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఒకేసారి దాడిచేసే అవకాశం ఉంటుంది. కొందరికి జలుబు, దగ్గు, జ్వరం వస్తే... మరికొందరిని ఉదర సంబంధిత సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇంకొందరికి దోమకాటు వల్ల వచ్చే జ్వరాలు, చర్మ సమస్యలు, కళ్ల ఇన్‌ఫెక్షన్లు ఎదురవుతాయి. పిల్లలు పాఠశాలల్లో, పెద్దలు కార్యాలయాల్లో, వృద్ధులు ఇంటి పరిసరాల్లో కూడా ఈ ఇన్‌ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంటుంది. గతంలో మలేరియా, టైఫాయిడ్, కలరా, వైరల్ జ్వరాలు ఎక్కువగా కనిపించేవి. ప్రస్తుతం డెంగ్యూ, చికున్‌గున్యా, వైరల్ ఫ్లూ, అప్పుడప్పుడు లెప్టోస్పిరోసిస్ వంటి వ్యాధులు కూడా నమోదవుతున్నాయి. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, మురుగు నీటి నిల్వల వల్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల కాలవ్యవధి కూడా పెరుగుతున్నది. ఇది మనం మరింత అప్రమత్తంగా ఉండవలసిన అవసరాన్ని చాటుతున్నది.

మంచి అలవాట్లే మందు

కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల బారినపడకుండా వానాకాలం నుంచి బయటపడొచ్చు. మందుల కంటే మంచి అలవాట్లతోనే పూర్తి రక్షణ సాధ్యం అవుతుంది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, నిల్వ



నీరు లేకుండా చూడడం అన్నిటికన్నా ముఖ్యం. చేతులు తరచూ కడుక్కోవడం, తాగటానికి సురక్షితమైన నీరు ఎంచుకోవటం చేయాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలం వచ్చినప్పుడు ఇంట్లో అందరికీ ఒకే రకమైన జాగ్రత్తలు సరిపోవు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు... ఇలా ప్రతి వర్గానికీ వాళ్లవాళ్ల శరీర ధర్మాన్ని బట్టి అవసరాలు మారతాయి. పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు కుటుంబ సంస్కృతిలో భాగం కావాలి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఉన్న ఇళ్లలో కొంత అదనపు అప్రమత్తత అవసరం. ఇంట్లో ఒక్కరికి జ్వరం వస్తే అది మిగతా వారికీ సోకకుండా చూసుకోవాలి.

**ఆరోగ్య సంస్కృతి**

పిల్లలు వర్షంలో ఆడుకోవటానికి ఇష్టపడతారు. చాలామంది పెద్దవాళ్లలోనూ ఈ సరదా కనిపిస్తుంది. కానీ, వర్షంలో బాగా తడవడం వల్ల జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువ. బయట ఆహారపదార్థాలు తినటం ఆరోగ్యానికి హాని చేస్తుంది. పాఠశాల నుంచి పిల్లలు కావచ్చు, బయట నుంచి వచ్చిన పెద్దవాళ్లు కావచ్చు ఇంటికి వచ్చిన వెంటనే చేతులు, కాళ్లు శుభ్రంగా కడుక్కోవాలి. పిల్లలు వానలో తడిసి వస్తే వెంటనే తడి దుస్తులను మార్చి వేరేవి వేయాలి. కాచి చల్లార్చిన నీటిని తాగటం పిల్లలకు అలవాటు చేయాలి. ఫ్రిజ్‌లో నీళ్లు తాగటాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిది. బయట అమ్మే కట్ ఫ్రూట్స్, నిల్వ ఆహారం, రంగురంగుల పానీయాల కంటే ఇంట్లో తయారైన తాజా ఆహారం ఇవ్వడం మేలు.

సీజనల్ వ్యాధులను పూర్తిగా ఆపడం ఎవరి చేతిలోనూ ఉండకపోవచ్చు. కానీ, అవి ఇంట్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాపించకుండా చూడడం మాత్రం కుటుంబం చేతిలోనే ఉంటుంది. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి విశ్రాంతి కల్పించాలి. జ్వరం సోకిన పిల్లలను పాఠశాలకు పంపకూడదు. అది వ్యక్తిగతంగా వారితో పాటు తోటి విద్యార్థులను కూడా ఇబ్బంది పెడుతుంది.

వేళకి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, శరీరం చెప్పే చిన్న మార్పులను కూడా గమనించడం వంటి వాటి ద్వారా రక్షణ పొందవచ్చు. వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ వేగంగా పెరుగుతాయి. అందుకే సులభంగా జీర్ణమయ్యే, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు, ప్రొటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా వేడివేడి ఆహారం తీసుకోవాలి. రోడ్డు పక్కన తిళ్లు తగ్గించాలి.

**అపోహలు వద్దు**

జ్వరం రాగానే యాంటి బయాటిక్స్ తీసుకుంటే తేలిగ్గా తగ్గిపోతుంది అనుకుంటారు కొందరు. ప్రతి జ్వరం ఒకే కారణంతో రాదు. కొన్ని జ్వరాలు వైరస్‌ల వల్ల వస్తాయి. అలాంటి సందర్భాల్లో యాంటి బయాటిక్స్ అవసరం ఉండదు. వైద్యుడి సలహా మేరకే మందులు వాడాలి. వర్షంలో తడిస్తేనే జ్వరం వస్తుంది అన్నది కూడా అపోహే. దోమల కాటు, కలుషితమైన నీరు, పాడైన ఆహారం, పరిశుభ్రత లోపం వంటి అనేక కారణాలతో కూడా సీజనల్ వ్యాధులు వస్తాయి. అలాగే అన్ని దోమలు ఒకేలా ఉండవు. కొన్ని రకాల దోమలు పగటి వేళల్లో కూడా కుడతాయి. అందువల్ల పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమల నుంచి రక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. జ్వరం తగ్గితే చికిత్సను మధ్యలోనే ఆపేయొచ్చు అనుకోకుండా... వైద్యుడు సూచించిన చికిత్సను పూర్తిగా కొనసాగించాలి. లక్షణాలు తగ్గాయని మందులను సొంత నిర్ణయంతో ఆపేయడం మంచిది కాదు. ఎరుకతో సాగితే వానాకాలం ఏరువాకలా సాగిపోతుంది!

**ఇవి చూసుకోవాలి**

ప్రతి కుటుంబం రోజూ ఒకసారి ఈ చిన్న విషయాలను చూసుకోవాలి. ఇంట్లో తాగునీరు సురక్షితంగా ఉందా? ఎవరైనా జ్వరం లేదా దగ్గుతో ఉన్నారా? పిల్లలు బయట ఆహారం తిన్నారా? ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉందా? అనే విషయాలను గమనించడం చాలా ముఖ్యం. ఎక్కడా చెత్త పేరుకు పోకుండా చూసుకోవాలి. కూలర్లు, డ్రమ్‌లు మూత పెట్టాలి. ఈ కొద్ది చెక్ లిస్ట్‌ను అలవాటుగా మార్చుకుంటే చాలా అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చు.

**హెల్త్ కార్నర్**

ఇంట్లో ఒక చిన్న హెల్త్ కార్నర్ ఏర్పాటు చేసుకోవడం మంచిది. అందులో థర్మామీటర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మాస్కులు, కొన్ని ప్రాథమిక మందులు, శుభ్రమైన నీటి బాటిల్ ఉంచాలి. వెంటనే ఉపయోగించుకునేలా ఒకచోట ఉంచితే అత్యవసర పరిస్థితుల్లో చాలా ఉపయోగపడుతుంది.

# లిటిల్ స్కాలర్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి సంఘాల నాయకులు



కామారెడ్డి, బతుకమ్మ :విద్యను వ్యాపారంగా మార్చిన లిటిల్ స్కాలర్ పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అడ్మిషన్ ఫీజుల పేరుతో వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌ను తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్ పాఠశాలలో విద్యార్థి సంఘాల నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం పాఠశాలలో పుస్తకాల విక్రయం జరుగుతున్న గదిని సంబంధిత అధికారులతో సీజ్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్యం అడ్మిషన్ ఫీజు పేరిట ఒక్కో విద్యార్థి నుంచి రూ.4 వేల చొప్పున మొత్తం సుమారు రూ. 6 లక్షలు అక్రమంగా వసూలు చేసిందని ఆరోపించారు. ఈ మొత్తాన్ని వెంటనే సంబంధిత విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజులపై తల్లిదండ్రులు లేదా విద్యార్థులు ప్రశ్నిస్తే పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతిప్రియ బాధ్యతారాహిత్యంగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అన్ని రకాల ఫీజులు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఆదేశాల మేరకే వసూలు చేస్తున్నామని ప్రిన్సిపాల్ చెబుతున్నారని పేర్కొంటూ, ఈ అంశంపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని, లేకపోతే అధికారులు పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అదే విధంగా పాఠశాలలో గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయకుండా రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, విద్యార్థులకు అవసరమైన ఆటస్థలం, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. అర్హత కలిగిన ఉపాధ్యాయుల స్థానంలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారితో బోధన చేయిస్తున్నారని, దీనిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని విమర్శించారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో బీవీఎం జిల్లా అధ్యక్షుడు జీవీఎం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, పీడీఎస్యూత జిల్లా కార్యదర్శి సురేష్, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు చరణ్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు వినయ్, బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మ సురేష్, జీవీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, విద్యార్థి సంఘాల నాయకులు నితిన్, అర్బస్, బుల్లెట్ సాయినాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు పునాది..

### డిజిటల్ క్లాసులు ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...




బాన్సువాడ, బతుకమ్మ :బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాసులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలను పరిశీలించి కళాశాల అభివృద్ధిపై అధికారులతో చర్చిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తోందని, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులు పాఠ్యాం శాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఆధునిక సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే భవిష్యత్తుకు బాటవేస్తుందని, ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. సమయపాలన, క్రమశిక్షణ, గురువుల పట్ల గౌరవం ఉంటే జీవితంలో విజయాలు సాధించడం సులభమవుతుందని చెప్పారు. డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకొని ప్రతి సందేహాన్ని వెంటనే నివృత్తి చేసుకుంటూ విద్యలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తండాకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లక్ష్మి మాట్లాడుతూ, గత ఏడాది అక్టోబర్ నెలలో హాస్టల్ నుంచి కళాశాలకు రాకపోకల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి వెంటనే ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అలాగే ఎస్ఆర్ఎన్కే డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల వంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేసి బాన్సువాడను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్న పోచారం శ్రీనివాసరెడ్డికి విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సలాం,సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి,కళాశాల సీడిసి సభ్యులు ఎజాజ్,దాసరి శీను, విట్టల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బాధితులను పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. శనివారం 42వ డివిజన్లోని చంద్రశేఖర్ కాలనీలో ఇవల ఎడతెరిపిలేని వర్షం కారణంగా షేక్ ఫిరోజ్ ఇళ్లు కూలిపోవడంతో పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడితే అధికారులకు, స్థానిక కార్పొరేటర్లకు సంప్రదించాలని కోరారు. సంబం ధిత అధికారులు సైతం లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం నెలవారి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బెల్లాల్ శశాంక్, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, పసునూరి రాము, జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తువులు పంపిణీ



మోర్తాడ్, బతుకమ్మ :మోర్తాడ్ మండలంలోని శెట్ పల్లీ గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని అంగన్వాడి లోని పిల్లలకు యూనిఫార్మ్స్ పంపిణీ చేసినట్లు సర్పంచ్ విజయ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిరాం సెక్రెటరీ ప్రియాంక అంగన్వాడి టీచర్ ఇంద్ర కారోబార్ పృథ్వీరాజ్, ఆశ వర్కర్స్ సరిత, లత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భద్రతే లక్ష్యం

### మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్



బాన్సువాడ, బతుకమ్మ :చిన్నారుల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. బాన్సువాడ పట్టణంలో వీధి కుక్కల సంఖ్య రోజు రోజుకు పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్నపిల్లలు, వృద్ధులు, ద్విచక్రవాహనదారులపై కుక్కలు ఇప్పటికే 12 మందిపై దాడి చేసిన సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల విజయ బాల రాజ్ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ పర్యవేక్షణలో ప్రత్యేక బోలు వలలతో ప్రత్యేక బంధాలు ఏర్పడి కుక్కలను పట్టేందుకు శనివారం చర్యలు ప్రారంభించారు. మొదటగా వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు (స్టెరిలైజేషన్) నిర్వహించి వాటి సంఖ్యను నియంత్రించాలి. అలాగే రేబీస్ నివారణ టీకాలను వేయించి ప్రజల భద్రతను పెంచాలి. కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అవసరమైన చోట ఆశ్రయ కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలి. ఆహార వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల వీధి కుక్కలు ఎక్కువగా చేరుతాయి. కాబట్టి చెత్త నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలనీ చైర్ పర్సన్ సూచించారు.




# కొరియర్ వాహనం బోల్తా



రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామం వద్ద శనివారం ఉదయం బొలెరో వాహనం కల్వర్టును ఢీకొని బోల్తాపడింది. కర్ణాటక రాష్ట్రం హున్నాబాద్ నుంచి బోధన్ కు వెళ్తున్న కొరియర్ వాహనం ఉదయం 6.30 గంటలకు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ సంతోష్ సురక్షితంగా బయటపడ్డాడు.

# జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


(తాత్కాలిక క్యాంపస్: పాత ఎస్పీ ఆఫీస్ భవనం, ధరూర్ క్యాంప్, జగిత్యాల-తెలంగాణ)

విద్యా సంవత్సరం 2026–27 - ప్రవేశ ప్రకటన

| తరగతి | |
| --- | --- |
| బాలవాటిక–1 | 3 సంవత్సరాలు కానీ 04 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| బాలవాటిక–2 | 4 సంవత్సరాలు కానీ 05 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| బాలవాటిక–3 | 5 సంవత్సరాలు కానీ 06 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| తరగతి I | 6 సంవత్సరాలు కానీ 8 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| రెండవ తరగతి | 7 సంవత్సరాలు కానీ 9 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| తరగతి III | 8 సంవత్సరాలు కానీ 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| తరగతి IV | 9 సంవత్సరాలు కానీ 11 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |
| ఐదవ తరగతి | 10 సంవత్సరాలు కానీ 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు |

ముఖ్యమైన సమాచారం : 1. దరఖాస్తు ప్రారంభ తేదీ : 01.08.2026
2. దరఖాస్తుల చివరి తేదీ: 14.08.2026.

జగిత్యాల, బతుకమ్మ :జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంప్‌లోని పాత ఎస్పీ కార్యాలయ భవనంలో తాత్కాలిక ప్రాంగణంలో నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయం చెల్గల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. విద్యాలయంలోని వివిధ తరగతుల్లో ప్రవేశాల కోసం ఆఫ్లైన్ విధానంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ యాజమాన్యం వెల్లడించింది. అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులను సమర్పించాలని సూచించింది. ప్రవేశాలకు సంబంధించిన అర్హతలు, అవసరమైన పత్రాలు, సీట్ల లభ్యత తదితర పూర్తి వివరాల కోసం తల్లిదండ్రులు నేరుగా కేంద్రీయ విద్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# సిటీ సైబర్ క్రైమ్ డీసీపీపై ప్రభుత్వం వేటు

### మెటా ఇండియా హెడ్ కేసు వివాదం




హైదరాబాద్, బతుకమ్మ :మెటా సంస్థ ఇండియా హెడ్‌ను నిందితుడిగా చేర్చి కేసు నమోదు చేసిన వ్యవహారం జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబుపై తెలంగాణ ప్రభుత్వం వేటు వేసింది. నరేంద్ర మోడీ, ధర్మేంద్ర ప్రధాన్‌లను అవమానించేలా సోషల్ మీడియాలో పోస్టులు చేశారంటూ తెలంగాణ బీజేపీ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృసంస్థ మెటా ఇండియా హెడ్‌ను కూడా నిందితుడిగా చేర్చడం తీవ్ర చర్చకు దారితీసింది. వ్యక్తిగత సోషల్ మీడియా వినియోగదారులు చేసిన పోస్టులకు మెటా సంస్థను ఎలా బాధ్యురాలిగా పరిగణిస్తారనే అంశంపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబును ప్రస్తుత బాధ్యతల నుంచి తప్పిస్తూ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రావడంతో అరవింద్ బాబు డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

### శ్రామిక వర్గాల హక్కుల పరిరక్షణకు

# పోరాడిన నాయకుడు అన్నాభావు

### పీఆర్‌టీయు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు

### కృపాల్ సింగ్ సోడి



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :శ్రామిక వర్గాల హక్కుల పరిరక్షణకు జీవితాంతం పోరాడిన నాయకుడు, విద్య ద్వారానే ప్రతి వ్యక్తి సాధికారత సాధించగలడనే సందేశాన్ని సమాజానికి అందించిన గొప్ప విప్లవకాం ుడు అన్నాభావు సాఠే అని పీఆర్ టీయు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి కొనియాడారు. నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీలో అన్నాభావు సాఠే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభావు సాఠే విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వరి పుష్పమాల వేసి నివాళులర్పించి, జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అన్నాభావు సాఠే సామాజిక విప్లవకారుడని, ప్రముఖ రచయితగా సమాజంలో కుల వివక్ష నిర్మూలనకు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలం ఢిల్లీ, మురళి తదితర ప్రముఖులు పాల్గొని అన్నాభావు సాఠే సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం సందర్భంగా ఆయన ఆశయాలను అనుసరిస్తూ సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

# అప్పుల బాధతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆత్మహత్య



కామారెడ్డి, బతుకమ్మ :తీరని అప్పుల భారంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... బాన్సువాడకు చెందిన గతక రాజు (30) ఐదేళ్లుగా హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండేళ్ల క్రితం ఆయన తండ్రికి పక్షవాతం రాగా, వైద్యం కోసం బంధువుల దగ్గర రూ.15 లక్షల వరకు అప్పులు చేశారు. ఎంత ఖర్చు చేసినా తండ్రి ఆరోగ్యం నయం కాకపోవడం, అప్పులు తీర్చే మార్గం లేక రాజు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. ఈ క్రమంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ ప్లాట ఫామ్ 3 వద్ద గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసు కున్నాడు. సమాచారం అందు కున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి





### మేయర్ కూరగాయల ఉమారాణి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఊర పండుగ వేడుకలకు హాజరయ్యే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని నగర మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. నగరంలో ఆదివారం నిర్వహించనున్న సంప్రదాయ ఊరపండుగ ఏర్పాట్లను పురస్కరించుకుని నగర మేయర్, నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు సంయుక్తంగా శనివారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఊరేగింపు మార్గాలు, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులు, ఆలయ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించడంతో పాటు, ఊరేగింపు సాగే మార్గాల్లోని అన్ని ఎల్‌ఈడీ వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భక్తులు ప్రయాణించే మార్గాల్లో ఉన్న గుంతలను పూడ్చి రహదారులను సుగమంగా మార్చాలని అధికారులకు సూచించారు. పండుగ సమయంలో ట్రాఫిక్ మళ్లింపు, పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై కూడా సమీక్ష నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్ సేవలు, హెల్త్ క్యాంపులు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రధాన కూడళ్ల వద్ద తాగునీటి చలివేంద్రాలు, విశ్రాంతి కోసం షామియానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సర్వసమాజ్ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నగర శాంతిభద్రతలకు, సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఈ ఊరపండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ ముగిసే వరకు కార్పొరేషన్ యంత్రాంగం పూర్తి సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, మున్సిపల్ సానిటరీ సిబ్బంది, సర్వసమాజ్ కమిటీ కన్వీనర్ రామర్తి గంగాధర్, కో-కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోఆప్షన్ సభ్యుడు నరేందర్ సింగ్, కాంగ్రెస్ నాయకులు కరాటే రమేష్, బంటు బలరాం, ఆమ రాజు, లవంగ ప్రమోద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో 346 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

### రూ.32.60 లక్షల జరిమానా

### నగర పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :గత రెండు వారాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 346 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నేరస్తులను నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ కోర్టులలో హాజరుపరచగా, వారిలో 29 మందికి కోర్టులు వారం రోజుల జైలు శిక్ష విధించాయి. మిగిలిన వారికి మొత్తం రూ.32,60,000 జరిమానా విధించినట్లు తెలిపారు. జూలై 20 నుంచి ఆగస్టు 1 వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అధిక మోతాదులో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురు పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా సీపీ ప్రజలకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదం జరిగితే బీమా సదుపాయం లభించదని హెచ్చరించారు. మైనర్లు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే మైనర్‌తో పాటు వాహన యజమానిపై కూడా కేసులు నమోదు చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని, జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మోటార్ వాహనాల చట్టం-1989 (2019 సవరణ) ప్రకారం, మొదటిసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే రూ.10,000 జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉందని, రెండోసారి పట్టుబడితే రూ.15,000 జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని సీపీ స్పష్టం చేశారు.

# తెలంగాణ యూనివర్సిటీలో జాతీయ గ్రీన్ కార్ప్స్ దినోత్సవం






డిచ్‌పల్లి, బతుకమ్మ :తెలంగాణ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) సెల్ ఆధ్వర్యంలో పర్యావరణ విద్యా కార్యక్రమం (ఈఈపీ) కింద జాతీయ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించింది. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ - 2 కార్యక్రమాధికారి డా.ఎ.ఎ.హలీం ఖాన్ మాట్లాడుతూ జాతీయ గ్రీన్ కార్ప్స్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ - 1 కార్యక్రమాధికారి డా.శ్రీనివాస్ మాట్లాడుతూ యువత పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నోడల్ అధికారి డా. రమేశ్వర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఉత్పత్తులను వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ సెల్ కార్యక్రమ సమన్వయకర్త ప్రొ.కె. అపర్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ప్రాజెక్టు అధికారి బోస్కె విద్యాసాగర్ మాట్లాడుతూ వివిధ రకాల మొక్కల పెంపకం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. మొక్కల సంరక్షణతో కీటకాలు, పక్షులు, ఇతర జీవరాశులకు రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ఎకో క్లబ్‌ల ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే జాతీయ గ్రీన్ కార్ప్స్ లక్ష్యమని ఆయన వివరించారు. ఎల్‌నినో, క్లౌడ్‌బర్స్ట్‌లు, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీని సందర్శించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

## వరద నీటి చేరికపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐ.టీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, మైనింగ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు జిల్లా ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని (ఇన్ ఫ్లో) పరిశీలించారు. రిజర్వాయర్లో నీటి మట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టుకు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువన గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు, బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు కడెం తదితర ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీలో నీటి మట్టం పెరిగిందని అధికారులు మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇప్పటికిప్పుడు వర్షాలు నిలిచిపోయినా, మరో 48 గంటల వరకు వరద నీరు ఇన్ ఫ్లో రూపంలో వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు, 80 టీఎంసిలకు గాను, ప్రస్తుతం 1072.30 అడుగులు, 27.376 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు. పరీవాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 85 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వలను బట్టి ఆయకట్టు పంటలకు ఏ మేరకు నీటిని విడుదల చేయాలని అన్న విషయమై రెండు మూడు రోజులలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయితే, గత మూడు సంవత్సరాలతో పోలిస్తే ఎస్సారెస్పీలో ఈసారి కొంత తక్కువ మేరకే నీటి నిల్వలు ఉన్నాయని, ఆయకట్టు రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. గత సంవత్సరం ఇదే సమయానికి రిజర్వాయర్ లో 38 టీఎంసీల నీరు నిలువ ఉండగా, ప్రస్తుతం 27 టీఎంసీలకే పరిమితం అయ్యిందన్నారు. నిజానికి 112 టీఎంసీల పూర్తి స్థాయి సామర్థ్యంతో నిర్మించబడిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడిక చేరడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం 80 టీఎంసీలకు పడిపోయిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్సారెస్పీ లో పూడిక తొలగింపు ప్రక్రియను చేపట్టి నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయమై అతి త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ, శ్రీశైలం, నాగార్జున సాగర్ తదితర ప్రాజెక్టులు దశాబ్దాల కాలంగా చెక్కు చెదరకుండా లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నాయని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వ హయాంలో 2019 లో నిర్మించిన మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు మాత్రం 2022 నాటికే కూలిపోయాయని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆక్షేపించారు.

వీటి అవసరం లేకుండానే ఎల్లంపల్లి రిజర్వాయర్ లోకి 20 టీఎంసీ ల నీరు వచ్చి చేరిందని అన్నారు. మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీల విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. పై బ్యారేజీలలో నీటిని నిలువ చేసే పరిస్థితి లేదని నిపుణులు చెబుతున్నారని, అన్ని విషయాలను శాస్త్రీయంగా, సాంకేతికపరంగా సమగ్ర పరిశీలన జరిపి మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ బ్యారేజీల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇటీవల ఢిల్లీలో అత్యున్నత స్థాయిలో జరిగిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, కేంద్ర జల సంఘం సమావేశాల్లోనూ ఏకీభవించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో ప్రజలపై ఎనలేని భారం మోపిందని ఆక్షేపించారు. మేడిగడ్డ పంప్ హౌజ్ ల ద్వారా గత ప్రభుత్వం 60 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే ఒక్క కరెంట్ బిల్లు రూపంలోనే 3వేల కోట్ల రూపాయల ఛార్జీలు అయ్యాయని అన్నారు. పంప్ హౌజ్ ల ద్వారా నీటిని ఎత్తిపోస్తే బ్యారేజీలను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజాధనం వృధా చేసిన వారే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ సందర్శనకు వచ్చిన మంత్రులకు కలెక్టర్ భవేష్ మిశ్రా, సీ.పీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎస్సారెస్పీ సీ.ఈ సునితాదేవి తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ మాజీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.







# ఎన్‌సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించే వరకు రైతు ఉద్యమం

## చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య

మోపాల్, బతుకమ్మ :సారంగాపూర్ ఎన్‌సీఎస్ఎఫ్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం పునఃప్రారంభించే వరకు రైతులతో కలిసి ఉద్యమం కొనసాగిస్తామని చెరుకు ఉత్పత్తి దారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య తెలిపారు. కంజర్ గ్రామంలో శనివారం నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఫ్యాక్టరీ మూతపడిందని ఆరోపించారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఈ ఫ్యాక్టరీ పరిధిలో నాలుగు శాసనసభ నియోజ కవర్గాలకు చెందిన సుమారు 110 గ్రామాల రైతులు గతంలో చెరుకు సాగు చేసి ఫ్యాక్టరీకి సరఫరా చేసేవారని గుర్తు చేశారు. ఈ ప్రాంత రైతులకు చెరుకు సాగులో మంచి అనుభవం ఉందని, ప్రస్తుతం ప్రభుత్వం ఆరుతడి పంటలను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో చెరుకు కూడా ఆరుతడి పంట కావడంతో సుమారు 70 గ్రామాల రైతులు మళ్లీ చెరుకు సాగుకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం రూ.100 కోట్లతో ఫ్యాక్టరీ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ, ఎన్‌సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని పునఃప్రారంభించి, దానిని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సలహాదారుగా ఉన్న బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, అధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరూ ఈ జిల్లా వారేనని, వారు ప్రత్యేక చొరవ తీసుకుని ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, ఉపసర్పంచ్ గుడి ప్రవీణ్ రెడ్డి, టెక్ మాల్ లక్ష్మణ్, భాస్కర్, అగ్గు ఎర్రన్న, తుంగపల్లి రాజ్‌కుమార్, జి.గంగాధర్, గుండ్ల రవి, చిన్నారెడ్డి, చిన్న పోతన్న, సాయిలు, అగ్గు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు అమృతం

## తల్లిపాల వారోత్సవాలు

రుద్రూర్, బతుకమ్మ :బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశ్యమని, తల్లిపాలే బిడ్డకు అమృతం అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల సముదాయ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు కొనసాగుతాయని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విద్య మాట్లాడుతూ.. అమ్మపాలు అమృతమని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయని అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయని, అందుకే తల్లిపాలను అమృతంతో పోలుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శృతి, ఎంపీడీవో బాలగంగాధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా. అయోషా సిదిక, ఎంపీడీవో బాల గంగాధర్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# ఆటో కార్మికులపై ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలి

## ఉమ్మడి జిల్లా కన్వీనర్ కటారి రాములు




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :పెరిగిన డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో కార్మికులపై ట్రాఫిక్ పోలీసులు భారీ జరిమానాలు విధించడం వల్ల వారి జీవనం మరింత కష్టంగా మారిందని యూటీయూసీ జిల్లా కన్వీనర్ కటారి రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని నాందేవాడలో ఉన్న ఆర్ఎస్పీ పార్టీ కార్యాలయంలో యునైటెడ్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజు వేర్వేరు కూడళ్లలో ఫొటోలు తీసి రూ.1,200 నుంచి రూ.1,500 వరకు జరిమానాలు విధిస్తున్నారని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం అమలుతో ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో పాటు ట్రాఫిక్ ఫైన్‌ల భారం కూడా ఆటో డ్రైవర్లపై పడుతోందని పేర్కొన్నారు. ఆటో కార్మికులపై అనవసర వేధింపులు నిలిపివేసి, జరిమానాల విషయంలో ప్రభుత్వం, ట్రాఫిక్ పోలీసులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్, ముజీబ్, పండరి, సయ్యద్ రఫీ ఉదిన్, మమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ అనీస్, విటల్, ఇమ్రాన్ ఖాన్, జావిద్, షకీల్, ముబీన్, రైమద్ అలీ, మైమూద్, అశ్వక్ ,సయ్యద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండెడ్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అరెస్ట్



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :సిరిసిల్ల జిల్లాకు చెందిన సస్పెండెడ్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్‌ను నిజామాబాద్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువతిని ఫేస్‌బుక్ ద్వారా పరిచయం చేసుకుని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. యువతి ఫిర్యాదు మేరకు ఈ ఏడాది ఏప్రిల్‌లో శ్రీకాంత్ గౌడ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైనప్పటి నుంచి పోలీసుల కంట పడకుండా తిరుగుతున్న అతడిని సెల్‌ఫోన్ ట్రాకింగ్ ఆధారంగా నిజామాబాద్‌లో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఇదిలా ఉండగా, గతంలో తిమ్మాపూర్ ఎస్సైగా పనిచేసిన సమయంలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో నిందితులకు సహకరించేందుకు భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు శ్రీకాంత్ గౌడ్‌పై ఉన్నాయి. ఈ వ్యవహారంలో సుమారు రూ.2 కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు అతడిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం శ్రీకాంత్ గౌడ్‌పై నమోదైన కేసులపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సు - ద్విచక్ర వాహనం ఢీ

## యువకుడు మృతి



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా ఆలూరు మండల కేంద్రం శివారులో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో గుర్తుతెలియని ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. ఆలూరు నుంచి దేగాం--నందిపేట్ రహదారి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు, నందిపేట్ నుంచి ఆర్మూర్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా ఢీకొన్నాడు. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాద సమాచారం అందుకున్న ఆర్మూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్సై యాసీర్ అర్ఫాత్ ఆధ్వర్యంలో పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ కలిగిన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని, ప్రమాద సమయంలో తెల్ల చొక్కా, తెల్ల ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు అతడి పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించేందుకు, అతడి గుర్తింపును నిర్ధారించేందుకు పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

## నీట మునిగిన వరి పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు



కోటగిరి, బతుకమ్మ :ప్రాంతీయ చెరకు, వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తల బృందం కోటగిరి మండలంలోని సైలంపూర్ గ్రామ పరిధిలో, పోతంగల్ మండలంలోని తీర్మాల్లాపూర్ గ్రామ పరిధిలో శనివారం నీట మునిగిన పంట పొలాలను సందర్శించారు. పొలంలో నిల్వ ఉన్న నీటిని వీలయినంత తొందరగా తీసి వేయాలని, పూర్తిగా కుళ్ళి పోయిన మొక్కలను గుర్తించి, మళ్ళీ నాటుకోవాలని రైతులకు సూచించారు. పసుపు రంగు లోకి ఆకులు మారినట్లు గమనించినట్లయితే 2% యూరి యా లేదా 19.19.19 ను 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు, నాట్లు వేసిన 25 రోజులకు రైతులు తప్పనిసరిగా కార్బోఫ్యూరాన్ 3జి ఎకరాకు పది కిలోల చొప్పున వేసుకోవాలని, పొలంలో ఎకరాకు 5-6 చొప్పున లింగా కర్షక బుట్టలను ఏర్పాటు చేసుకుని పురుగుల ఉనికిని గమనిస్తూ ఉండాలన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో శాస్త్రవేత్తలు సమతా పరమేశ్వరి, ఎం.సాయి చరణ్, బి.మంజు భార్గవి, రమ్య రాథోడ్, ఏఈఓ గౌస్, రైతులు గంగారాం, విట్టల్, వీరబాబు, ఇస్మాయిల్, బీర్కూర్ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో బోనాల మహోత్సవానికి టీపీసీసీ అధ్యక్షుడికి ఆహ్వానం



హైదరాబాద్, బతుకమ్మ :టీఎన్జీవో ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీన నిర్వహించనున్న టీఎన్జీవో బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని టీఎన్జీవో ప్రతినిధులు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆహ్వానించారు. ఈ మేరకు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్, హైదరాబాద్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను టీఎన్జీవో ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై ఆయనతో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న టీఎన్జీవో బోనాల కార్యక్రమాలను నిర్వహిస్తున్న టీఎన్జీవో అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించారు. బోనాల ఉత్సవాలకు హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్‌లు టీఎన్జీవోస్ తరపున మహేష్ కుమార్ గౌడ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏబీ కేబుల్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్...

రుద్రూర్, బతుకమ్మ :రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామంలో ముందు ముందు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఏబీ కేబుల్ పనులను చేపట్టారు. అందులో భాగంగా కొనసాగుతున్న పనులను శనివారం గ్రామ సర్పంచ్ మచ్చుర్రి రమేష్ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. గతంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న పాత విద్యుత్ తీగలను తొలగించి నూతనంగా తీగలను ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హనుమంతు, అశోక్, రాము, శ్రీను, గంగాధర్, శంకర్, మక్కయ్య తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ మార్కెట్లలో పూర్తి స్థాయి డిజిటలీకరణకు చర్యలు

### అక్రమాలకు తావులేకుండా మార్కెటింగ్ శాఖను పారదర్శకంగా తీర్చిదిద్దాలి

### అభివృద్ధి పనులన్నీ నిర్దేశించుకొన్న లక్ష్యం వరకు పూర్తి చేయాలి

### అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం




హైదరాబాద్, బతుకమ్మ :రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖను లక్ష్యం సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు వేగంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ పనితీరు, అభివృద్ధి పనులు, డిజిటలీకరణ, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ఇంజినీరింగ్ పనులు, మార్కెట్ యార్డులలో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, ప్రత్యేక బృందాల తనిఖీలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ ప్రక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి మార్కెట్ కమిటీలో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ-ఎగ్జిట్ వ్యవసలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫా రమ్‌పై అనుసంధానం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లో కూడా అమలు చేసి, ప్రతి వాహనం ప్రవేశం, నిష్క్రమణ, తూకం, లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోదయ్యేలా అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఐటీ విభాగానికి సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఏడు ప్రత్యేక తనిఖీ బృందాలు ఈ వారం నిర్వహించిన తనిఖీలపై వచ్చే సోమవారం లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆ నివేదికల ఆధారంగా మార్కెటింగ్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ బృందాల పనితీరుకు వారంవారీ టైమ్‌బౌండ్ వ్యవస్థ అమలు చేయాలని స్పష్టం చేశారు. రానున్న పత్తి కొనుగోలు సీజన్‌కు ముందుగానే సమగ్ర సన్నద్ధత అవసరమని పేర్కొన్న మంత్రి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాల్లో విజిలెన్స్ విభాగం గుర్తించిన లోపాలను దృష్టిలో ఉంచుకొని, గతంలో జరిగిన అక్రమాలకు ఎటువంటి అవకాశం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రయోజనం పూర్తిగా రైతులకే అందేలా చర్యలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా కొనుగోలు చేసే ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, లిఫ్టర్లు వంటి పరికరాలను కొనుగోలు చేసే ముందు సాంకేతిక పరీక్షలు నిర్వహించి, అధికారులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆయా పరికరాలు నిజంగా అవసరమైన జిల్లాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని, ఉపయోగం లేకుండా పరికరాలు కొనుగోలు చేసి మూలన పడేస్తే సంబంధిత కార్యదర్శి, జిల్లా మార్కెటింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్కెటింగ్ శాఖలో కొనసాగుతున్న ఇంజినీరింగ్ పనులన్నింటికీ స్పష్టమైన గడువులు నిర్ధారించి, ఈ ఆర్థిక సంవత్సరంలోనే పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. శాఖలో ఇంజినీరింగ్ సిబ్బంది కొరత వల్ల పనులు ఆలస్యం అయితే, అవసరమైతే ఆ పనులను ఆర్ అండ్ బి (=ఢదీ), పంచాయతీరాజ్ (గా=) శాఖలకు అప్పగించి వేగవంతంగా పూర్తి చేయాలని ఏపీసీకి సూచించారు. శాఖకు కేటాయించిన ఇంజినీర్లు విధులకు హాజరుకాకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి పనికి టైమ్‌బౌండ్ కార్యాచరణ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఇతర సమస్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని శాఖ కార్యదర్శిని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేయడాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. వచ్చే నెలలోగా అన్ని మార్కెట్ కమిటీల నుంచి ఫీజిబిలిటీ నివేదికలు సేకరించి, సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి, నవంబర్ నాటికి అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణానికి సంబంధించి ఏజెన్సీ తయారుచేసిన డిజైన్లను వచ్చ...

# తీర్మాన్‌పల్లిలో అక్రమ ఇసుక డంపుల కలకలం

### తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తుల ఆరోపణలు





ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని తీర్మాన్‌పల్లి గ్రామంలో అక్రమ ఇసుక డంపింగ్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. రైల్వే స్టేషన్ వెనుక భాగంలో, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో సుమారు 40 ట్రిప్పుల ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లు స్థానికులు ఆరోపించారు. అక్రమ ఇసుక డంపింగ్‌పై ఆధారాలతో సహా ఇందల్వాయి తహసీల్దార్ బాలయ్యకు సమాచారం అందించినప్పటికీ తక్షణ చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు, ఫిర్యాదుదారులు ఆరోపించారు. సమాచారం అందుకున్న అనంతరం గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ) ప్రభాకర్‌ను సంఘటనా స్థలానికి పంపిస్తామని తహసీల్దార్ చెప్పినప్పటికీ, సాయంత్రం వరకు ఎలాంటి చర్యలు కనిపించలేదని వారు పేర్కొన్నారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక వ్యాపారులు అక్రమంగా డంపింగ్ చేస్తున్నారని గ్రామస్తులు విమర్శించారు. తహసీల్దార్ స్వయంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించకుండా కింది స్థాయి అధికారులతో విచారణ చేయించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, గ్రామ సర్పంచ్ అనుమతితోనే అభివృద్ధి పనుల కోసం ఇసుకను నిల్వ చేసినట్లు అధికారులు తెలిపినట్లు సమాచారం. అయితే ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ఇసుకను నిల్వ చేయాల్సి వస్తే అనుమతులు తీసుకుని గ్రామ పంచాయతీ పరిధిలో చేయాల్సి ఉండగా, ప్రైవేటు వ్యక్తుల భూముల్లో రహస్యంగా డంపింగ్ చేయడం అనుమానాలకు తావిస్తోందని గ్రామస్తులు తెలిపారు. తీర్మాన్‌పల్లి గ్రామంలో ఇప్పటికే మూడు ప్రాంతాల్లో ఇసుక అక్రమ డంపింగ్ జరిగినట్లు స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వ పనుల పేరుతో ప్రైవేటు స్థలాల్లో ఇసుక నిల్వ చేయడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు స్పందిస్తూ, అభివృద్ధి పనుల కోసం గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ఇసుకను డంపింగ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బాలయ్య వెల్లడించారు. జీపీఓ ప్రభాకర్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించినట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా లేదా ఇసుక మాఫియా ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు అక్రమ ఇసుక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ, స్థానిక స్థాయిలో అమలు తీరుపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులపై వ్యాఖ్యలకు సీఎం క్షమాపణ చెప్పాలి

### బీజేవైఎం డిమాండ్
### నిఖిల్ సాయి చౌరస్తాలో
### సీఎం దిష్టిబొమ్మ దహనం





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేవైఎం నాయకులు ఆందోళన చేపట్టారు. విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కో-కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో నిఖిల్ సాయి చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే ఇంజనీరింగ్ విద్యార్థులపై ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం వారిని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. సీఎం వ్యాఖ్యలను బీజేవైఎం తీవ్రంగా ఖండిస్తోందని, క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు విపుల్ రావు, రాజ్ గణేష్, కలిగోట్ ప్రశాంత్, మహేష్, దినేష్, రఘు, కార్తీక్ తదితరులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంజీరా చెక్‌డ్యాం నీటితో రైతుల్లో ఆనందం..

### సీఎం రేవంత్, ఎమ్మెల్యే పోచారం ఆగ్రో చైర్మన్ బాలరాజ్ చిత్రపటాలకు పాలాభిషేకం



బాన్సువాడ, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా బీర్కూర్ మంజీరా పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలను పెంపొందించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి మేరకు మంజీరా నదిలో 29 కోట్ల రూపాయలతో చెక్ డాం నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మంజీరా నదిలో నీరు ప్రవహించడంతో చెక్ డాం నుంచి మూడు కిలోమీటర్ల వరకు నీరు నిలిచిపోవడంతో రైతన్న ఎంతో సంబరపడిపోతున్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ, రైతుల ఆధ్వర్యంలో బీర్కూర్ హనుమాన్ ఆలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ చిత్రపటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శశికాంత్ మాట్లాడుతూ రైతు పక్షపాతి గా పేరుగాంచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రైతుల కోసం ఎంతో కృషి చేస్తారని, ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. రైతులకు భవిష్యత్తులో సాగునీటి డోకా ఉండకూడదని ఉద్దేశంతో మంజీరా నదిలో నిర్మాణం చేపట్టిన చెక్ డాం నిర్మాణం పనులు పూర్తయి ఇటీవల కురిసిన వర్షాలకు పొంగి పొర్లుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం మంజీరా పర్యాయక ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, యువజన నాయకుడు శశికాంత్, పట్టణ అధ్యక్షుడు రఘు, మాజీ ఎంపీపీలు ఇండ్ల విజయ ప్రకాష్, టీ ,రఘు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్, సహకార సంఘం అధ్యక్షులు కే గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబలి బస్వరాజ్, ఆనంద్, గంగోండా, రాజు, నాగొండ రైతుల్ ఆకుల బశెట్టి, ఏనుగు పట్ల బశెట్టి, లింగూరం, గంగాధర్, అశోక్, కల సాయి బుడ్డ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో సాధువుల వేషధారణలో నిరసన..

### ఖండించిన విశ్వ హిందూ పరిషత్
### విహెచ్‌పీ-బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన, దిష్టిబొమ్మ దహనం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష ఎంపీలు సాధువుల వేషధారణలో చేపట్టిన నిరసనను వ్యతిరేకిస్తూ విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ), బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఇందూర్ జిల్లాలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. విహెచ్‌పీ కేంద్రం పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ నాయకత్వంలో కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దినేష్ ఠాకూర్ మాట్లాడుతూ, పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ నిరసన సనాతన ధర్మం, సాధు-సంతులు, హిందూ సమాజం మతపరమైన మనోభావాలను అవమానించే చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఇతర ఎంపీలు సాధువుల వేషధారణలో నిరసన చేపట్టడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. రావణుడు మోసం కోసం సాధువు వేషం ధరించినట్లుగానే, మతపరమైన ప్రతీకలను దుర్వినియోగం చేస్తూ హిందూ విశ్వాసాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల హిందూ వ్యతిరేక వైఖరి కొత్తది కాదని, శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం నుంచి ఇప్పటి వరకు సనాతన విశ్వాసాలను లక్ష్యంగా చేసుకుంటూనే ఉన్నాయని విమర్శించారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తైన తర్వాత ఏర్పడిన అసహనంతోనే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజం సహనంతో వ్యవహరిస్తుందని, అయితే ఆ సహనాన్ని పరీక్షించే పరిస్థితులు సృష్టించవద్దని హెచ్చరించారు. నిజంగా ధైర్యం ఉంటే ఇతర మతాలకు చెందిన మత గురువులు లేదా మౌల్వీల వేషధారణలో ఇలాంటి నిరసనలు చేపట్టి చూపించాలని ప్రతిపక్ష నాయకులకు సవాల్ విసిరారు. పార్లమెంట్ ప్రాంగణంలో మతపరమైన ప్రతీకలను అవమానించిన ఎంపీలపై లోక్‌సభ స్పీకర్ కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విహెచ్‌పీ డిమాండ్ చేసింది. అలాగే ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఇలాంటి ఘటనలను అరికట్టకపోతే దేశవ్యాప్తంగా సాధు-సంతులు, హిందూ సమాజం ఆందోళనలకు దిగే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, గోరక్ష కృషి సంపర్క ప్రముఖ్ దాత్రిక రమేష్, కోశాధికారి నాంపల్లి శేఖర్, సత్సంగ్ ప్రముఖ్ తెలు శేఖర్, సేవ ప్రముఖ్ రామ్ ప్రసాద్ చటర్జీ, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి నీకేష్, బజరంగ్ దళ్ సహ సంయోజక్ అఖిల్, సురక్ష ప్రముఖ్ ఎండల సాయి, అజయ్, శ్రీధర్, నితిన్, సాయి కిరణ్, గణేష్ బన్నీతో పాటు పలువురు బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే



జుక్కల్, బతుకమ్మ :అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని, ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కోరారు. జుక్కల్ మండలంలోని తన స్వగ్రామం డోన్‌గాంలో శనివారం సర్పంచ్ ఖానాపూరే శ్రీనివాస్‌తో కలిసి ఆయన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడిన హన్మంత్ షిండే, ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)కు అందజేయాలని సూచించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే గ్రామ సర్పంచ్ లేదా సంబంధిత బీఎల్ఓను సంప్రదించాలని తెలిపారు. సీజనల్ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల దరఖాస్తులను వారి కుటుంబ సభ్యులు లేదా బంధువుల సహాయంతో పూర్తి చేసి నిర్ణీత గడువులోపు సమర్పించాలని కోరారు. 2002 ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామస్తులతో ఎస్ఐఆర్ దరఖాస్తులను పూర్తి చేయించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హన్మంత్ షిండే విజ్ఞప్తి చేశారు.

## బాలబాలికలను సంరక్షించడమే ఆపరేషన్ ముస్కాన్ లక్ష్యం

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన తప్పిపోయిన, అపహరించబడిన, బాల కార్మికులుగా ఉన్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షణలోకి తీసుకోవడమే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన ఉద్దేశ్యమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ – XII కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, జూలై 1వ తేదీ నుంచి జూలై 31 వ తేదీ వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 119 మంది బాలలను పోలీసులు గుర్తించారని ఆయన తెలిపారు. ఈ రకంగా గుర్తించిన పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం, తల్లిదండ్రులు లేని పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ)కి అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ – ౹×× లో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి బాలలను గుర్తించారు. వీరి వివరాలను "ట్రాక్ చైల్డ్"లో నమోదు చేసి, తప్పిపోయిన పిల్లల ఆచూకీ తెలుసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 48 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇందులో నిజామాబాద్ డివిజన్ పరిధిలో 19 ఎఫ్ఐఆర్‌లు, ఆర్మూర్ డివిజన్ పరిధిలో 15 ఎఫ్ఐఆర్‌లు, బోధన్ డివిజన్ పరిధిలో 14 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. గుర్తించిన బాలల్లో నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలో 43 మంది, బోధన్ సబ్ డివిజన్ పరిధిలో 49 మంది, ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలో 27 మంది ఉన్నారు. మొత్తం 119 మంది బాలలను గుర్తించి వారి భద్రత, సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాలల రక్షణ కోసం నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్–XII విజయవంతం కావడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

## విద్యార్థులు ఓటర్లైన వేళ...




బాల్కొండ, బతుకమ్మ :ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని బాల్కొండ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో మాదిరి ఎన్నికలు నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓటు విలువ, ఎన్నికల విధులు - విధానాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులే ఓటర్లుగా మారి ఓటు హక్కును వినియోగించుకొని విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రధాన ఎన్నికల అధికారిగా, ఒక విద్యార్థి కలెక్టరుగా పాత్ర పోషించడం ఇటు విద్యార్థులను అటు ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. కళాశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకంలో ఉన్నదే కాకుండా సమాజంలో అత్యంత ముఖ్యపాత్ర పోషించే ఓటు గురించి, ఎన్నికల నిర్వహణ గురించి అవగాహన కల్పించడాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. తరగతి గదిలోని విద్యార్థి సమాజాన్ని అవగాహన చేసుకున్నప్పుడే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రవి, శైలజ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్‌లో అభివృద్ధి పనులపై ఎంపీడీవో శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు సూచనలు



జుక్కల్, బతుకమ్మ :మండల కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ శనివారం గ్రామంలోని పలు వార్డుల్లో ఆకస్మికంగా పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించిన ఎంపీడీవో, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రభుత్వం అందించిన చెత్త డబ్బాల్లోనే వేయాలని అవగాహన కల్పించారు. మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బందితో వెంటనే తొలగింపజేశారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చేపడుతున్న పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.52 కోట్ల పెట్టుబడి మోసం కేసు

అలాగే “బీకే నాయుడు అండ్ కో”, “రాజేశ్వరి ట్రావెల్స్” పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి పెట్టుబడిదారులను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు బరపాటి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారం ఆధారంగా నిందితుడి ఆచూకీని కేరళలో గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే నకిలీ పెట్టుబడి పథకాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంస్థల విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించి, అనుమానాస్పద స్కీములపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. పోలీసులు కేసుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు, ఇతర నిందితుల పాత్రపై మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# సదాశివనగర్‌లో ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదిన వేడుకలు

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

కామారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదిన వేడుకలను సదాశివనగర్ మండలంలోని అశోక్ గార్డెన్స్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వారు కొనియాడారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. వేడుకలు




ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, ఎమ్మెల్యేతో కలిసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫోటోలు దిగారు. “ప్రజల సేవే మా లక్ష్యం మదన్ మోహన్ నాయకత్వమే మా బలం” అనే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.

## ఆపద మిత్ర మహేష్ కుమార్



మోర్తాడ్, బతుకమ్మ :ముందస్తు సన్నద్ధతతో ప్రాణ నష్టాన్ని నివారిం చవచ్చని ఆపద మిత్ర తుమ్మల మహేష్ కుమార్ అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో శనివారం ఆపద మిత్రుడు తుమ్మల మహేష్ కుమార్ అత్యవసర సమయాలలో పాము కాటుకు, నీటిలో మునిగిన వారికి, గాయాలు తగిలిన వారికి, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స పద్ధతులు, సీ.పీ.ఆర్ చేసే విధానం తదితర అంశాల గురించి వివరించారు. విపత్తులను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తు సన్నద్ధతతో ప్రాణ నష్టాల్ని చాలా వరకు నివారించవచ్చని విద్యార్థులకు వివరిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు రజి త, సుమలత, కల్పన, కళావతి, ప్రియాంక, ప్రియ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం..

### 104 మంది బాలబాలికల సంరక్షణ
### బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై 27 కేసులు నమోదు



రాజన్న సిరిసిల్ల, బతుకమ్మ :రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా పూర్తయిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా 104 మంది బాలబాలికలను గుర్తించి, వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం అప్పగించినట్లు వెల్లడించారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని పనిచేయించిన వారిపై 27 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖ, విద్యాశాఖ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖలు, ఇతర ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. వీధి బాలలు లేదా బాల కార్మికులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కావడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సిరిసిల్ల కోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి

రాజన్న సిరిసిల్ల, బతుకమ్మ :రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ శనివారం సిరిసిల్లకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి. పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆయనకు ఘన స్వాగతం పలికారు. సిరిసిల్ల పట్టణంలోని పంచా యతీరాజ్ అతిథి గృహంలో జస్టిస్ తుకారాంజీకి పుష్పగుచ్ఛాలు అం దించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన పోలీ సుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సిరిసిల్లలో నిర్మా ణంలో ఉన్న నూతన కోర్టు భవన నిర్మాణ పనులను జస్టిస్ ఎన్. తుకా రాంజీ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికా రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయ మూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయ మూర్తులు పి. లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి. మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

